Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............

ఎవడైనను మెస్సీయ ఆత్మ లేనివాడైతే వాడాయనవాడుకాడు. రోమా 8:9

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

| Head Office: | Admin Office: | Branch Office: | Founded: |
|---|---|---|---|
| AOTLE-India | AOTLE-India | AOTLE-India | AOTLE-India |
| P.B.No. 28 | P.B.No. 49 | Lolla-533 237 | P.B.No. 1 |
| Jeedimetla-500 855 | Bhimavaram-534 201 | Atreyapuram Mdl | Malikipuram-533 253 |
| Hyderabad | W.G.Dt, A.P. | E.G.Dt, A.P. | E.G.Dt, A.P. |

Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2011-2014**
Valid upto 12/2014
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 100/-**
To :

VOLUME : 13 TISHRI-CHESHVAN 5773 (OCT-NOV 2012) PAGES:4 ISSUE 170,171

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు



# గొఱ్ఱె చర్మం ధరించిన క్రూరమైన తోడేళ్లు



అ॥కార్య 20:29,30, మత్తయి 7:15, 2పేతురు 2:1,2, 1యోహాను 4:1మొదలగు వాక్యములు మనం చాలా జాగ్రత్తగా పరిశీలిస్తే గొఱ్ఱె చర్మం ధరించిన క్రూరమైన తోడేళ్లను గూర్చి అబద్ధ బోధకులను గూర్చి గ్రహించగలం. క్రూరమైన తోడేళ్లు, అబద్ధబోధకులు ఎక్కడినుండో పుట్టరు. మనలోనుండే వస్తారని వాక్యం వివరించుచున్నది.

1. అ॥కార్య 20:29,30 చూస్తే : "మీలో ప్రవేశించునని నాకు తెలియును" అని సౌలు ఎఫెసు పెద్దలతో మాట్లాడుచున్నాడు
2. 2పేతురు 2:1,2 చూస్తే : "మీలోను అబద్ధబోధకులుందురు" అని పేతురు వ్రాస్తున్నాడు
3. అ॥కార్య 15:24 చూస్తే : "కొందరు మా యొద్దనుండి వెళ్లి, తమ బోధచేత మిమ్మును కలవరపరచి, మీ మనస్సులను చెరుపుచున్నారని వింటిమి." అని వ్రాయబడినది.
4. 1యోహాను 4:1 చూస్తే : ప్రతీ ఆత్మను నమ్మక అవి ఎలోహీం సంబంధమైనవో కావో పరీక్షించుడి అని వ్రాయబడి ఉన్నది.
5. మత్తయి 7:22,23 ఆయన నామములో అక్రమముచేయువారిని గూర్చి చెప్పబడినది. ఆయన నిజమైన నామము యషువ మెస్సీయయే గనుక ఈ వాక్యము ఖచ్చితంగా యషువ మెస్సీయ నామములో అక్రమము చేయువారిని గూర్చి అని మనము అర్థము చేసుకోవలసియున్నది.

– తోడేళ్లు, అబద్ధబోధకులు, అబద్ధ ప్రవక్తలు అక్రమమైన పనివారు, తప్పుడు ఆత్మలు కలిగినవారు, సింహాలు (గర్జించు సింహముయొక్క పిల్లలు) మొ॥గు వాటియొక్క ముఖ్య గురి గొఱ్ఱెలు. అనగా విశ్వాసులు (యెహె 34:31) సమాజములు రెండురకాలు:

1. పరమతండ్రి సమాజము 2. సాతాను సమాజము

– పరమతండ్రికి సమాజములు, సేవకులు ఉన్నట్లే సాతానుకి సమాజములు సేవకులు ఉన్నారు.

– పరమతండ్రికి సిద్ధాంతములు, పండుగలు, న్యాయవిధులు ఉన్నట్లే సాతానుకి సిద్ధాంతములు, పండుగలు న్యాయవిధులు ఉన్నాయి. ముఖ్యంగా గొఱ్ఱెలకు (విశ్వాసులైన మనుష్యులకు) పరమతండ్రికి–సాతానుకి గల తేడాలు ఖచ్చితంగా తెలిసి ఉండాలి. లేకపోతే వాళ్లు సరియైన విశ్వాసులు (గొఱ్ఱెలు) కారు. గొఱ్ఱెలలో చాలా రకములైన గొఱ్ఱెలు ఉన్నాయి. సమాజకాపరి ఎవరో, తోడేలు ఎవరో కూడా గ్రహించుకోలేని గొఱ్ఱెలు ఉన్నాయి. గొఱ్ఱెకు ఒక బలహీనత ఉంది. తొందరగా దారి తప్పిపోవడం: అందుకే తప్పిపోయిన గొఱ్ఱె అన్నారు. వాటికి ఇష్టమైన దారికి అవి వెళ్లిపోతూ ఉంటాయని వాక్యం చెపుతూనే ఉంది. యెషయా 53:6, దారి తప్పిపోవడం గొఱ్ఱెలకు అలవాటే యిర్మీయా 50:6.,

సాతాను తన సేవకుల ద్వారా (2కొరింథీ 11:13–15) గొఱ్ఱెలకు వలవేయడం అవి వాని వలలో పడడం ఇవన్నీ వాక్యము ఎరిగిన వాళ్లకే బాగా తెలుస్తాయి. అయినా గొఱ్ఱెకు కాలవసింది "తన ఇష్టం" అంతే కాని కాపరి ఇష్టం కాదు.

సాతాను కాపరిని ఎటాక్ చేయగానే గొఱ్ఱెలు చెదరిపోతాయి మత్తయి 26:31. అని వ్రాయబడినది. కాపరిని (వాక్యమును) ఎరిగిన గొఱ్ఱె కాపరి వద్దనే ఉంటుంది. నిజమైన గొఱ్ఱె ఎప్పుడూ కాపరిని చూసుకుంటూ మేత మేస్తూ ఉంటుంది. కాపరి స్వరమును గమనిస్తూ తన అడుగువేస్తూ ఉంటుంది. కాపరికి–గొఱ్ఱెకు అట్టి అవినాభావ సంబంధం ఉంటుంది. కాని కొన్ని పనికిమాలిన గొఱ్ఱెలు ఉంటాయి: వాటిని యిప్పుడు చూద్దాం.

1. కాపరిలేని గొఱ్ఱెలు........................................ మార్కు 6:34
2. త్రోవతప్పిన గొఱ్ఱెలు........................................ యిర్మీయా 50:6
3. కొండలమీద తిరుగు గొఱ్ఱెలు........................................ యిర్మీయా 50:6
4. దిగవలసిన చోటు మర్చిపోయిన గొఱ్ఱెలు........................................ యిర్మీయా 50:6
5. భక్షణకు బలియైపోయిన గొఱ్ఱెలు........................................ యిర్మీయా 50:6
6. నశించిన గొఱ్ఱెలు........................................ మత్తయి 10:6
7. త్రోవతప్పిన గొఱ్ఱెలు........................................ యెషయా 53:6
8. వ్యాపారమునకు ఉపయోగపడుతున్న గొఱ్ఱెలు........................................ యోహాను 2:13–16
9. చెదిరిపోయిన గొఱ్ఱెలు........................................ యిర్మీయా 50:17
10. సింహము దెబ్బకు తొలగిన గొఱ్ఱెలు........................................ యిర్మీయా 50:7
11. భక్షణకు బలియైన గొఱ్ఱెలు........................................ యిర్మీయా 50:7
12. నలుగగొట్టబడుతున్న గొఱ్ఱెలు........................................ యిర్మీయా 50:7
13. అమ్మబడుతున్న గొఱ్ఱెలు........................................ జెకర్యా 11:4
14. వధకేర్పరచబడిన గొఱ్ఱెలు........................................ జెకర్యా 11:4
15. కొనబడుతున్న గొఱ్ఱెలు........................................ జెకర్యా 11:4
16. చంపబడుతున్న గొఱ్ఱెలు........................................ జెకర్యా 11:4
17. క్రొవ్వు బలిసిన గొఱ్ఱెలు........................................ యెహెజ్కేలు 34:18
18. యావె మీద తిరుగుబాటుచేసిన గొఱ్ఱెలు........................................ యిర్మీయా 50:7
19. అడవిమృగములకు ఆహారమైన గొఱ్ఱెలు........................................ యెహెజ్కేలు 34:5,8
20. తిరుగులాడుచున్న గొఱ్ఱెలు........................................ యెహెజ్కేలు 34:6
21. చెదరిపోయిన గొఱ్ఱెలు........................................ యెహెజ్కేలు 34:6
22. దోపుడు సొమ్మయిన గొఱ్ఱెలు........................................ యెహెజ్కేలు 34:6
23. తోలివేయబడిన గొఱ్ఱెలు........................................ యెహెజ్కేలు 34:16
24. చెడిపోయిన గొఱ్ఱెలు........................................ యోవేలు 1:18
25. మేతలేక కొట్లాడుతున్న గొఱ్ఱెలు........................................ యోవేలు 1:18

– ఇలా వ్రాసుకుంటూ పోతే పేజీలు సరిపోవు నేనైతే 300 రిఫరెన్సులు వ్రాసాను. విశ్వాసులలో (గొఱ్ఱెలలో) ఉన్న వ్యక్తిత్వాలు ఇన్ని ఉన్నాయి. సమాజాలలో రాజకీయాలు ఆడే గొఱ్ఱెలు, నిందలు ప్రచారాలు చేసే గొఱ్ఱెలు, రక్త సంబంధం వైపు తిరిగే గొఱ్ఱెలు, దుష్టసాంగత్యాన్ని వెంబడించే గొఱ్ఱెలు, కాపరిపై తిరుగుబాటు చేసి తోడేళ్లను వెంబడించే గొఱ్ఱెలు, రక్షణను పోగొట్టుకొనిన గొఱ్ఱెలు, సోదె చెప్పుకుంటూ తిరిగే గొఱ్ఱెలు, చెడుప్రచారం చేసే గొఱ్ఱెలు, క్రొవ్వుబలిసి తిరిగే గొఱ్ఱెలు మొ॥లైన గొఱ్ఱెల గూర్చి బైబిల్లో చాలా విపులంగా వ్రాయబడినది. 30 సం॥రాల సేవా జీవితంలో ఇలాంటి పనికిమాలిన గొఱ్ఱెలను (విశ్వాసులను) చాలామందిని నేను చూసాను. చాలామందికి వాక్యం ద్వారా బుద్ధిచెప్పడం కూడా జరిగింది.

యషువ మెస్సీయ, ఆయన శిష్యుల కాలంలో కొన్ని తోడేళ్లు భక్తి ముసుగులో ఉన్నాయి. అవి అనేక సమాజాలను నాశనం వైపుకు, మరొక పనికిమాలిన సువార్త వైపుకు మళ్లించేవి. యషువ మెస్సీయ, మరియు ఆయన శిష్యుల బోధ దెబ్బకు తట్టుకోలేని సున్నతి సంబంధులు కొందరు భక్తిముసుగులో చాలా దారుణాలు చేసారు. అపోస్తలుల కాలంలో అబద్ధబోధకులు వీరే: (చదవండి అ॥కార్య 15వఅధ్యాయం) ఈ సున్నతి గాళ్లకు ధర్మశాస్త్రం తెలుసు, కాని ధర్మశాస్త్రములో వ్రాయబడిన మెస్సీయను మాత్రం వాళ్లు గుర్తించలేకపోయారు. ధర్మశాస్త్రంలో మెస్సీయ ఏమేమి సవరించాడో, ఏమేమి సంపూర్తి చేసాడో గ్రహించని ఆ మూర్ఖులు "సున్నతి" బోధతో యషువ మెస్సీయ సమాజాలలో అల్లకల్లోలం రేపడం చేసారు. అది గ్రహించిన అపోస్తలులు వారితో విశేష వివాదము తర్కము చేసి వారి అబద్ధబోధకు పరిష్కారం చూపించి అన్యజన సమాజముల వారికి ఉత్తరములు వ్రాసి పంపించి ఉత్తర్వులు జారీచేసారు. అక్కడితో ఆ సమస్య అక్కడ పరిష్కారం అయ్యింది. కాని అదే బీజం కలిగిన కొంతమంది మూర్ఖులవలన మరళా నేడు యషువ మెస్సీయ సమాజాలలో అల్లరి కలుగుతుంది. విశ్వాసులు దీనిని గ్రహించారా!

రెండున్నర సం॥రాల క్రిందట మా సమాజము నుండే ఒక తోడేలు బయలుదేరింది. తోడేళ్లు బయట నుండి రావండి. చదవండి ఈ వాక్యం: అ॥కార్య 20:29,30 – నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును: వారు మందను కనికరింపరు మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు.

– తోడేళ్లయొక్క గురి విశ్వాసులు (గొఱ్ఱెలు) గొఱ్ఱెల కాపరి (సమాజకాపరి) కాదు. అందుకే సమాజకాపరిని కొట్టి గొఱ్ఱెలు చెదరిపోయేలా చేస్తాడు సాతాను. సమాజకాపరిపై ఒకడు వచ్చి పనికిమాలిన మాటలు చెపుతున్నప్పుడే నిజమైన గొఱ్ఱె గ్రహించుకుంటుంది. అదే పనికిమాలిన గొఱ్ఱె అయితే చాలా సంబరపడిపోతాది. అదే జరిగింది, జరుగుతుంది, జరగబోతూఉన్నది

– మా సమాజమునుండి బయటకు వెళ్లిన తోడేలు సున్నతి తోడేలు. సున్నతి తోడేళ్లు ఎక్కడ ఉన్నాయో చూసుకునే సరికి ప॥గో జిల్లా లంకలపాలెంలో ఒక సూపర్ సున్నతి తోడేలు ఉన్నాడు. అతనే టోని. బి. సుక్లా అనే వ్యక్తి. వెంటనే మెస్సీయ గారి నుండి పారిపోయిన యూదా రాణువవారిని ఆశ్రయించినట్లే ఈ తోడేలు వెళ్లి ఆ తోడేలుతో జతకట్టింది. ఆ తోడేలు దగ్గర మెంబర్‌షిప్ తీసుకొని అమెరికాలో ఉన్న మా సహోదరుడైన డేరల్ కె. వైట్‌ఫీల్డ్ గారికి సహాయం కోసం లెటర్ వ్రాసింది. మా బ్రదర్ ఆ లెటర్ నాకు పంపించాడు.

From: Darrell Whitfield <echadone@yahoo.com> Thu, Jul 7, 2011 at 12:12 AM
To: Assemblies of the Living Elohim <satyamunakaiporatam@gmail.com>

**My congregational prayer Hall was totally wet because of the heavy rains in India,3 fans was not working,floor was also wet.kindly pray for this very hard position.it need repair the roof,because of financial problems we are facing this problem,kindly remember in your prayers,shalom**

Todah Rabah.
B'Ahavah in Messiach.
http://www.facebook.com/MamaBass1#!/chandra.c.sekhar
Chandra C. Sekhar

From: AOTLE-India : satyamunakaiporatam@gmail.com
To: Darrell Whitfield : echadone@yahoo.com
Sent: Saturday, July 9, 2011 7:12 AM
Subject: Re: Call forprayers and help in India....

**How do you know this person? Can you send his e-mail ID? Kindly send it to me. Who sent this msg to you dear brother? Bro. Isaac E. Kusuma**

Darrell Whitfield
<echadone@yahoo.com>
Sat, Jul 9, 2011 at 7:27 PM
To: AOTLE-India <satyamunakaiporatam@gmail.com>
Reply | Reply to all | Forward | Print | Delete | Show original

**I know them only from facebook.com which has this e-mail listed: yeshurun777@gmail.com and gave them to you so you who might be closer to them could check it out and give us a report of what the condition is and if this is a legitimate brother and situation.**

Love and prayers,
Darrell K. Whitfield

**Bro. Isaac E. Kusuma: That is what the letter Mr Chandra C. Sekhar wrote to my sponsor Darrell K. Whitfield for funds for his stolen congregation. Look at his others letters which are with threatenings devilish sneering, laugh and mockery.**

On Sat, Feb 4, 2012 at 8:31 AM, chandra sekhar<yeshurun777@gmail.com> wrote:

**good keep it up. what will you do with this ha..ha..ha..ha..ha...if I show you very few what will you do?**

On Sun, Feb 5, 2012 at 5:00 PM, chandra sekhar<yeshurun777@gmail.com> wrote:

**Good if you wants to see I will show you wherever it needed..that will very much mind blowing witness and prof. if you are more interest to do this work on me I will show you a sample one..ok,**

On Mon, Feb 6, 2012 at 3:01 PM, chandra sekhar <yeshurun777@gmail.com wrote:

**HEY, YOU ARE A GREAT SERPENT ,YOU NEVER REPENT. GO WITH YOUR DEVILISH NATURE.MY JUDGE IS YAHWEH.YOU HAVE TO REMEMBER ONE THING HE WHO COMES AGAINST ME SHALL COME AGAINST ELOHIM YAHWEH ALSO.MIND IT. READY FOR HELL,YOUR ALL DEEDS LEADS YOU IN THE GREAT HELL.NOW YOU ARE ALSO TASTED THETASTE OF HELL ALSO..GO TO HELL ,YOU ARE APPOINTED FOR THAT WHO WILL SAVEYOU FROM.**

On Tue, Feb 7, 2012 at 11:40 AM, chandra sekhar <yeshurun777@gmail.com>wrote:

**THIS CRY FROM HELL I AM HEARING THIS AT THE SEAT OF ABRAHAM,THIS IS REALLY HELL CRY....HA..HA.. HA..HA..YOU ARE ALREADY CLOSED WHY THIS FAKE WRITINGS?TAKE A LONG REST IN YOUR DEN AND HELL....I KNOW WHO WAS UNFAITHFUL MAN READ THIS REVELATIONS 2:21. 1SAMUEL 2:25.I KNOW HOW TO DO THE GOSPEL.I AM NOT APPOINTED TO LEARN NOW FROM A FAKE,FALSE, ADULTERY MAN. SHUT YOUR DIRTY FALSE MOUTH.YOU HAVE DO YOUR FAKE WORK YOUR APPOINTED FOR THAT NOW.**

ఈలోగా విశ్వాసులను (గొఱ్ఱెలను) వేటాడడానికి అలవాటు పడిన ఈ క్రూరమైన తోడేలు మలికిపురంలో ఉన్న మా సమాజమునకు ఎవ్వరినీ రానివ్వకుండా ఉండడానికి ఎన్నో ప్రయత్నాలు చేసింది. సూపర్ చెడు ప్రచారం మొదలెట్టింది. కొన్ని పనికిమాలిన గొఱ్ఱెలు ఆ వంకర మాటలు నమ్మి ఆ తోడేలును వెంబడించాయి.మోరి నుండి వచ్చు గొఱ్ఱెలన్నిటిని మందరానికి రానివ్వకుండా ఉండాలని ఎంతగానో ప్రయత్నం చేసి విఫలమైయింది.

ఆత్రేయపురం, లొల్ల ప్రాంతంలో ఒక చిన్న గొఱ్ఱెలమంద ఉంది. వాళ్లను వేటాడటానికి అక్కడకు పరుగెత్తింది. ఆ గొఱ్ఱెలు బాగుగా వాక్యము ఎరిగిన గొఱ్ఱెలు గనుక "ఇది తోడేలు" అని వారు గ్రహించి అక్కడనుండి తరిమివేసారు. హైదరాబాద్‌లో ఒక మంచి గొఱ్ఱె ఉంది, పాలు బాగా ఇస్తూవుంది, గనుక ఆ గొఱ్ఱెను లాగితే బాగుంటుందని, కొన్ని తోడేళ్లు కలిసి ఫోన్‌లు చేసి చాలా హడావిడి చేసాయి. కాని పని జరగలేదు. కరీమ్‌నగర్, హైదరాబాద్, గుంటూరు మొ॥గు ప్రాంతాలలో కూడా చాలా హడావుడి చేసి కొన్ని గొఱ్ఱెలను దొంగిలించాయి. రాజమండ్రిలో ఇద్దర్ని మాత్రం లాగాయి. 12 సం॥రాలనుండి "సత్యమునకై పోరాటం" పత్రికకు ఆర్థికంగా సహాయపడిన మంచికుటుంబాన్ని వంకర మాటలతో పాడుచేసేసారు. వాస్తవంగా వాళ్లకీ-మాకు సమస్యలు ఏమీ లేవు. ఏదో ఒక చిన్న సమస్య ఉండేది. దానిని ఆసరాగా తీసుకొని వాళ్లకు-మాకూ ఉన్న సంబంధాన్ని తెంపేసారు. వాళ్లు మాకు ఇంకా దూరం కాకముందే పరమతండ్రి వాళ్లకన్నా ఎక్కువగా ప్రేమించి, వాళ్లకన్నా ఎక్కువ కానుకలు ఇచ్చే ఇంకొక మంచి కుటుంబాన్ని మాకు ఇచ్చి పత్రిక విషయంలో రెండంతలుగా ప్రింట్ అయ్యేలా చేసాడు. ఈ తోడేలు, వాని పనికిమాలిన అనుచరుల మాటలు విని నామీదే తిరుగుబాటు చేసిన వారికి పరమతండ్రి కొన్ని శిక్షలు పంపగా వారు గ్రహించుకున్నారు "పొరపాటు అయ్యింది బ్రదర్ మమ్మల్ని క్షమించండి" అని క్షమాపణలు కోరి సహృదయంతో మాతో మెలుగుతున్నారు. అందుకు పరమతండ్రికి వందనాలు. నీచంగా మాట్లాడిన అనేకమంది ఈ రోజు సిగ్గుతో తలదించుకుంటున్నారు. కాని కొంతమంది సిగ్గునెరుగని నీతిహీనులు (జెఫన్యా 3:6) మాత్రం తోడేలును వెంబడిస్తూనే ఉన్నారు.

నేను 1992లో మలికిపురం వచ్చాను. నాటినుండి నేటివరకూ ఒకే ఒక కుటుంబం మాకు ఎంతో సహాయం చేసి, ఆదరించి మా పక్షాన నిలబడ్డారు. ఆ కుటుంబ సహోదరి ఒకసారి నాకొక వాక్యం చూపించింది.
"శ్రమదినమున నీవు కృంగినయెడల నీవు చేతకాని వాడవగుదువు" సామెతలు 24:10
అప్పుడు నేను 1సమూ 30:1-6 వరకూ గుర్తుకు తెచ్చుకొని మొత్తం తోడేళ్లనన్నిటినీ వేటాడాలని నిర్ణయించుకున్నాను. గొఱ్ఱెల మందలను చెదరగొడతున్న తోడేళ్లనన్నిటినీ ఏరిపారేయాలని నేనూ నిర్ణయించుకున్నాను. అందుకే తోడేళ్లకు మాటువేసాను. అందులో ముందు టోనీ బి. సుక్లా పడ్డాడు. తర్వాత నార్మన్ బి. విల్లిస్ పడ్డాడు.
ఇవిగో ఋజువులు చూడండి.

## Tony's bad propaganda to abroad: Norman willis confession.

| Un confessed Wolves in India | Norman B. Willis confession |
|---|---|
| From: tony suckla ftwm_1999@yahoo.com<br>To: miriam ithahak <miriam.ithahak@gmail.com><br>Sun, Oct 23, 2011 at 12:48 AM<br>subject Re. sabbath testimonies in lndia<br>Dear sis. Miriam,As far as the banner situation I will ask Sekhar about it,they told me that he committed adultery.Whether that is true or notI am not sure, Shalom in Yahshua, Tony S.<br><br>On Wed, Feb 8, 2012 at 12:26 AM, tony suckla <ftwm_1999@yahoo.com> wrote:<br>Dear Isaac,Accusations of adultery have been made against you and it is true that not all details have been revealed, such as with whom you supposedly committed adultery. I am going to Khammam this weekend if you have any literature you wanted to give me. shalom in Yahshua, Tony S.<br><br>from: **tonysuckla** ftwm_1999@yahoo.com<br>to: miriam ithahak <miriam.ithahak@gmail.com><br>date: Fri, Nov 4, 2011 at 11:16 AM<br>subject: translation of letter mailed-<br>Dear Miriam,I had two people translate the letter written by Mr. B. Nahum. Below is the English translation. | **From:** "servants@nazareneisrael.org" <servants@nazareneisrael.org><br>**To:** Bro. Isaac E. Kusuma <isaacekusuma@gmail.com><br>**Cc:** tony suckla <ftwm_1999@yahoo.com>; Darrell Whitfield <echadone@yahoo.com>; chandra sekhar <yeshurun777@gmail.com><br>**Sent:** Saturday, October 13, 2012 10:43 AM<br>**Subject:** Re: Who Wrote This Bro. Norman? You or Tony?<br><br>**Dear Isaac,**<br>**I deeply apologize to you. Yes, I wrote this sentence.** I do not always remember each and every detail, **but I thought Tony had told me a few years ago that you had committed adultery, and so that was why I wrote that.** I deeply apologize.<br><br>Norman B. Willis<br>Lead apostle, Nazarene Israel |

మా సమాజము నుండి వెళ్ళిన తోడేలు ఇంటర్నేషనల్ వరకూ వెళ్ళింది. అందుకే ఇంటర్నేషనల్ నుండి నేను నరుక్కుంటూ వస్తున్నాను. ఎవర్నీ వదిలిపెట్టను.

- తోడేళ్లు, సింహాలు, ఎలుగుబంట్లు సాతాను సేవకులకు సాదృశ్యంగా ఉన్నారు
- దావీదు గొఱ్ఱెలమంద కాస్తుండగా సింహము, ఎలుగుబంటి గొఱ్ఱెను ఎత్తుకు పోతుండగా ఏమి చేసాడు? చదవండి........................................1సమూ 17:34-36
- సంసోను మీదకు బొబ్బరించుకుంటూ వచ్చిన సింహాన్ని ఏమి చేసాడో చదవండి............న్యాయాధి 14:5,6
- దావీదుకున్న బలాఢ్యులు ఎలా ఇశ్రాయేలీయులకు రక్షణ కలుగజేసారో చదవండి.........2సమూ 23:8-23

మలికిపురంలో ఉన్న తోడేలు లంకపాలెం తోడేలుకు చెపితే, లంకపాలెం తోడేలు అమెరికా తోడేలుకి చెప్పింది. అమెరికాలో ఉన్న తోడేలు తోలు వలిస్తే ఈ నిజం బయటకు వచ్చింది. అమెరికా తోడేలు క్షమాపణ కోరినప్పుడు లంకపాలెం తోడేలు, మలికిపురం తోడేలు సంగతేమిటి? జాగ్రత్త సోదరులారా! సున్నతి తోడేళ్లు అపోస్తలులనే ఎదిరించిన తోడేళ్లు. యషువ మెస్సీయనే చంపించిన తోడేళ్లు. వీళ్లు బండమీద సర్పమువంటివారు. పరిశుద్ధనామములు ఉచ్చరిస్తూ మనమధ్యనే ఉన్న సాతాను సేవకులు.

యషువ మెస్సీయ వద్దనుండి (యెరూషలేము నుండి) ఇండియాకు మొట్టమొదటిగా వచ్చిన మిషనరీ తోమాగారు. ఆయన వచ్చి ఇండియాలో ఏమి చేసాడు? ఏమి అయ్యాడు? టోని బి. సుక్లా మిషనరీ అని చెప్పుకుంటూ, ఇతను చేస్తున్న పనులు ఏమిటి? తోమాగారు చేసిన పనులు ఏమిటి? తోమా గారు ఇతనులా స్కూళ్లు ప్రారంభించి వ్యాపారం చేసాడా? ఇతను ఎలాంటి మిషనరీ? టోని బి. సుక్లా ముఖ్యంగా మొదటినుండి మా పట్ల ఇతను కుయుక్తిగానే ప్రవర్తిస్తున్నాడు. నేను మొదటిలోనే ఇతను తప్పుడు వ్యక్తి అని చెప్పాను. An American false preacher in India అని ఇంగ్లీష్ న్యూస్‌పేపర్‌లో వ్రాసాను. అయితే యావె సమాజం వారు, ఇంకా కొందరు పరిశుద్ధనామ సహోదరులు బాధపడుతున్నారని నేనే తగ్గించుకొని ఒక అడుగుదిగి వచ్చి స్నేహం చేసాను. మంచిగా నా ఇంటికి ఆహ్వానించి ప్రేమించి చూసాను. ఎంత చూస్తే మాత్రం ఏముంది? పాముకి నంబర్ వన్ పాలు పోసి పెంచినా అది విషమే వెళ్లగ్రక్కుతుంది గాని అమృతాన్ని చిందించదు గదా! అలాగే ఇతని పరిస్థితి. ఇతను ఇండియా వచ్చి అనేక పొరపాట్లు తప్పిదాలు చేసాడు. అనేకమంది కూడు పడగొట్టాడు. అనేకమందికి కీడు చేసాడు. బైబిలు తర్జుమా అని మొదలెట్టి ఎవరి మాట వినక బైబిలు ప్రింట్ చేసి కాపీలు తగలబెట్టాడు. ఎవరో అమ్మాయిని చేసుకుంటానని చెప్పి డేటింగ్‌కి తిరిగాడు. ఇవన్నీ కరెక్టేనా?ఇతను నాపై నా కుటుంబంపై కత్తికట్టడానికి గల కారణం ఏమిటి? (మా సమాజంలోని తోడేలు వెళ్లి ఇతనిలో దూరినందుకా?) లేక ఇతని తప్పుడు పనులను నేను ఖండిస్తున్నందుకా? ఇతని సిద్ధాంతాలు తప్పు. స్కూలు నడిపించడం తప్పు. ఇతని వ్యవహారాలు తప్పు. ఒకవేళ ఎవరైనా నా గూర్చి ఇతనితో చెడు చెపుతున్నప్పుడు ఇతను ఏమి చెయ్యాలి? నన్ను పిలిచి అడగాలి. అందులో ఉన్న నిజానిజాలు ఏమిటో తెల్సుకోవాలి. అది మానేసి వాళ్ల అబద్దాలను అమెరికా వాళ్లకు వ్రాయడం ఏమిటి? వాళ్లకు మెంబర్‌షిప్ యిచ్చి నన్ను అణచాలని ప్రయత్నించడం ఏమిటి?

-నజరేన్ ఇశ్రాయేల్ బుక్ తర్జుమా చేయించింది నేను. నార్మన్ విల్స్‌కి నాకూ మధ్య దూరి చిచ్చు పెట్టి, అతనికీ నాకూ ఉన్న మంచి సంబంధాన్ని కట్ చేసాడు. అలాగే అనేకమందితో ఉన్న మంచి సంబంధాలు కట్ చేసాడు. మా పిల్లలు సబ్బాతు పాటించడంలేదని, ఏవేవో పనికిమాలిన సాకులు మొదలెట్టాడు. విజయవాడలో "సంధ్య" అనే సహోదరి "నజరేన్ ఇశ్రాయేల్" బుక్ తర్జుమా చేస్తే, ఆమె వద్దనుండి కాపీ తెచ్చి అది "కె. జాన్‌బాబు" అనువాదం చేసినట్లుగా అబద్దాలు వ్రాసి దానికి మరళా నార్మన్ విల్లీస్ దగ్గర డబ్బులు గుంజి, పుస్తకం ప్రింట్ చేసి నాకు దొరికాడు. రెండు ట్రాన్స్‌లేషన్స్ పరిశీలిస్తే రెండూ ఒక్కటేనని ఋజువు అయ్యినప్పుడు టోని బి. సుక్లా అబద్ధికుడు కాక సత్యవంతుడు అవుతాడా? చూస్తారా ఈ రెండు ట్రాన్స్‌లేషన్స్? ఇతడు ప్రింట్ చేసిన నజరేన్ ఇశ్రాయేల్ బుక్ తీసుకుని చూడండి. అదే విధంగా నేను తర్జుమా చేయించిన పి.డి.ఎఫ్ ఫైల్ కాపీ చూడండి. (www.aotle-india.org/ni.pdf) అదీ ఇదీ ఒకేలా ఉన్నప్పుడు ఇతను కె. జాన్‌బాబు ద్వారా ఎక్కడ మరళా దీనిని తర్జుమా చేయించాడు? ఇలాంటి అబద్ధికుడు మిషనరీయా? ఇతను ఎలాంటి తప్పులు చేసినా ఫర్వాలేదా? మేము తప్పులు చేయకపోయినా ఘోరమైన నేరములు పనికిమాలిన వాళ్ళద్వారా విని మమ్ములను అల్లరి చేస్తాడా ఇతను? ఇతను అసూయతో నిండిపోయి దురాత్మ ఆవరించి ఎవరో ఒకతను తప్పుడు పత్రిక వ్రాస్తే దానిని ఇతను ఇద్దరితో తర్జుమా చేయించి అమెరికా పింపించాడు. ఇతనికి ఎందుకో మరి అంత బాధ! ఇతను నన్ను టార్గెట్ చేయడానికి గల కారణం ఏమిటి? ఇతను కూడా ఒక క్రూరమైన తోడేలు గనుక మా పరిచర్యను పాడుచేయుటకు సిద్ధపడ్డాడు. **దాని మధ్య దాని యధిపతులు గర్జనచేయు సింహములు, దాని న్యాయాధిపతులు రాత్రియందు తిరుగులాడుచు తెల్లవారువరకు ఎరలో ఏమియు మిగులకుండ భక్షించు తోడేళ్లు. దాని ప్రవక్తలు గప్పాలు కొట్టువారు,విశ్వాసఘాతకులు; దాని యాజకులు ధర్మశాస్త్రమును నిరాకరించి ప్రతిష్ఠిత వస్తువులను అపవిత్రపరతురు. అయితే న్యాయము తీర్చు యావె దాని మధ్యనున్నాడు; ఆయన అక్రమము చేయువాడు కాడు, అనుదినము తప్పకుండ ఆయన న్యాయవిధులను బయలుపరచును, ఆయనకు రహస్యమైనదేదియు లేదు; అయినను నీతిహీనులు సిగ్గెరుగరు. (జెఫన్యా 3:3-5)** గనుక ఇలాంటి తోడేళ్ళను వదలేస్తే చాలా ప్రమాదం. అందుకే వేటాడటం మొదలుపెట్టాను. యషువమెస్సీయ సమాజాలలో ఉన్న అన్ని తోడేళ్ళను వేటాడేవరకు నిద్రపోను. వచ్చే సంచికలో కూడా ఇంకొంతమంది తోడేళ్ళను గూర్చి వ్రాస్తాను వేచి చూడండి. టోని బి. సుక్లా "నజరేన్ ఇశ్రాయేల్" బుక్ విషయంలో చేసిన మోసం చూడండి.

## Tony B. Suckla's deception in "Nazarene Israel's" Book Translation



**నజరేయులైన ఇశ్రాయేలీయులు:**

యూసెఫ్ బెన్ రూహాక్

లేఖనముల నుండియు మరియు సంఘ పితరుల చర్యలు వ్రాతలనుండియు అపొస్తలుల మౌళిక విశ్వాసము నేటి క్రైస్తవమునకు సరితూగునదిగా ఉన్నదా? దీని అర్థమేమి?

ఈ మౌళికమైన అపొస్తలుల యొక్క విశ్వాసము వాస్తవమునకు యూదుల యొక్కయు ఇశ్రాయేలీయుల యొక్కయు తప్పిపోయిన పది గోత్రముల వారిని తిరిగి వెనుకకు తీసుకొనవచ్చు ఉద్యమములోని భాగము; ఒకవేళ నీవును వారిలో ఒకనివై యున్నప్పుడు పరిస్థితి ఏమి?

ఈ సిద్ధాంతమును రుజువు పరచుచు గ్రంథకర్త వాక్య సత్యములన్నిటిని మీకు చూపించి ఈ రుజువులను నిరాధారము చేయుమని నిన్ను సవాలు చేసిన యెడల నీ వేమి చేయుదువు?

నీవు అపహసించుదువా? లేక ఎగతాళి చేయుదువా? లేక విజ్ఞత కలిగిన బెరయ పట్టణస్థునివలె లేఖనములు అలాగున్నవో లేవో యని నీ మట్టుకు నీవు పరిశోధన చేయుదువా?

తప్పిపోయిన పది గోత్రములలోని ఒకని వలె నీవున్నావని ఎరుగగోరుచున్నావా లేక యూదులు మరియు క్రైస్తవులు వాస్తవమునకు సహోదరులని అర్థము చేసుకొన గోరుచున్నావా, ఇట్లైతే ఈ విశిష్టమైన పఠనము కేవలము నీ కొరకే వ్రాయబడియున్నదని గమనించుము.

**The last page of Nazarene Israel**
**This is what Bro. Isaac E. Kusuma translated through Sister Sandhya from Vijayawada**

**నజరేన్ ఇశ్రాయేల్:**

లేఖనముల నుండియు మరియు సంఘ పితరుల చర్యలు వ్రాతలనుండియు అపొస్తలుల మౌళిక విశ్వాసము నేటి క్రైస్తవ్యమునకు సరితూగునదిగా ఉన్నదా? దీని అర్థమేమి?

ఈ మౌళికమైన అపొస్తలుల యొక్క విశ్వాసము వాస్తవమునకు యూదుల యొక్కయు ఇశ్రాయేలీయుల యొక్కయు తప్పిపోయిన పది గోత్రముల వారిని తిరిగి వెనుకకు తీసుకొనవచ్చు ఉద్యమములోని భాగము; ఒకవేళ నీవును వారిలో ఒకనివై యున్నప్పుడు పరిస్థితి ఏమి?

ఈ సిద్ధాంతమును రుజువు పరచుచు గ్రంథకర్త వాక్య సత్యములన్నిటిని మీకు చూపించి ఈ రుజువులను నిరాధారము చేయుమని నిన్ను సవాలు చేసిన యెడల నీ వేమి చేయుదువు?

నీవు అపహసించుదువా? లేక ఎగతాళి చేయుదువా? లేక విజ్ఞత కలిగిన బెరయ పట్టణస్థునివలె లేఖనములు అలాగున్నవో లేవో యని నీ మట్టుకు నీవు పరిశోధన చేయుదువా?

తప్పిపోయిన పది గోత్రములలోని ఒకని వలె నీవున్నావని ఎరుగగోరుచున్నావా లేక యూదులు మరియు క్రైస్తవులు వాస్తవమునకు సహోదరులని అర్థము చేసుకొన గోరుచున్నావా, అట్లైతే ఈ విశిష్టమైన పఠనము కేవలము నీ కొరకే వ్రాయబడియున్నదని గమనించుము.

**The last page of Nazarene Israel**
**Tony B. Suckla copied it from Sister Sandhya's translation and he is telling that it is translated by K. JohnBabu**

అది మోసం కాదా? అట్టి మోసగాడు యావె సేవకుడు ఎలా అవుతాడు? ఇతనిని గూర్చిన అన్ని ఆధారాలు నాదగ్గర ఉన్నాయండి. ఎప్పుడైతే వీటిని ఖండించానో అప్పటినుండి ఇ-మెయిల్‌కి సమాధానం వ్రాయడు, ఫోన్ చేస్తే ఎత్తడు. ఎవరో పనికిమాలినవాళ్లు ఏదో చెడు చెపితే విని చెడుని ప్రచారం చేసే ఇతనా మిషనరీ? కృష్ణాజిల్లా మండవల్లిలో మోషె అనే ఒకతను ఉన్నాడు. అతను నాతో మాట్లాడుతూ టోనీ నన్ను మోసం చేసాడు సార్ అన్నాడు. అయితే నడువు అతనితో నేను మాట్లాడతాను అని చెప్పి అతనిని లంకపాలెం తీసుకెళ్ళి ముఖాముఖిగా పెట్టి మాట్లాడాను వాళ్లిద్దరి మధ్య ఉన్న గొడవకు పరిష్కారం చేసాను.

అదే విధంగా నా గూర్చి ఎవరైనా చెడు చెపుతున్నప్పుడు ఇతను ఏమి చెయ్యాలి? నేను చేసినట్లే చెయ్యాలి. అది మానేసి ఆ సోదెగాళ్లు లేక ఆ సాతాను సంబంధుల మాటలు నమ్మి పైగా వాటిని ప్రచారం చేయడం అంటే అది ఎంత నీచమైన కార్యమో టోనీ బి. సుక్లాకి అర్థం కాలేదా?

ఈ మాత్రం ఇంగిత జ్ఞానం కూడా లేని ఇతను ఒక మిషనరీయా? తప్పుడు వాడ్ని దాయడం, వాడికోసం నీవు తప్పులు చేయడం పరమతండ్రి హర్షించే పనియేనా? తప్పుడువాడికి మెంబర్‌షిప్‌లు ఇవ్వడం, సంఘాన్ని విడగొట్టి సంఘం కట్టే వాడిదగ్గరకు నీవు వెళ్లి ఓపెనింగ్ చేయడం ఇవి పరమతండ్రియైన యావె సంతోషించే పనులా? ఇక్కడ నీకు బుద్ధి, జ్ఞానము, వివేకము ఏమయ్యింది? ఎవరు ఏమిటో తెలుసుకోకుండా ప్రవర్తిస్తున్నావంటే నీకు అసలు పరమతండ్రి ఆత్మ ఉందా? గొఱ్ఱె చర్మం ధరించిన తోడేలులా ప్రవర్తించకు. చూడు మిస్టర్ టోనీ బి సుక్లా!

- నీ సున్నతి బోధ అపోస్తలుల బోధకు వ్యతిరేకం.........................(అ॥కార్య 15వ అధ్యాయం)
- నీవు స్కూలు నడిపించడం అపోస్తలుల బోధకు వ్యతిరేకం చదువు.....................అ॥కార్య 6:2
- నీ దిత్వ సిద్ధాంతం (తండ్రి వేరు కుమారుడు వేరు అనేది) నేను వ్యక్తిగతంగా అంగీకరించను,నమ్మను
- నేను మధ్యవర్తులను ఎవరినీ నమ్మను. ఏదైనా విషయం వుంటే ముఖాముఖిగా చూసుకుంటాను. గనుక నీ మధ్యవర్తిత్వం నాకు అవసరం లేదు.
- నేను నీ దాసుడను కాను కనుక నీవు నా అధికారివి కావు
- ఖచ్చితంగా చెప్పాలంటే యిప్పుడు నేను నిన్ను ఒక "అబద్ధబోధకునిగా" నిర్ధారించుకున్నాను. గనుక ఇక నీకూ నాకూ పోరాటమే తప్ప సహవాసం ఉండదు.
- నీ క్రింద పనిచేస్తున్న 30మంది నీ వర్కర్స్ పిల్లలు ఎంతమంది సబ్బాతు రోజున స్కూలుకి వెళ్తున్నారో లేదో నీవే చెక్ చేసుకో. నా పిల్లల గొడవ నీకు అనవసరం.
- నీ సంస్థలో నేను పనిచేయడంలేదు. లేక నీవు యిచ్చే కూలిజీతంతో నేను జీవించడం లేదు గనుక నా విషయంలో పిచ్చివేషాలు వేస్తే మర్యాదగా ఉండదు.
- నేను కావాలని ఎవరి జోలికి వెళ్లను. అలాగని ఎవరైనా అనవసరంగా నా జోలికి వస్తే ఊరుకోను, వదిలిపెట్టను. నాకు పరమతండ్రికన్నా ఎవరూ ఎక్కువ కాదు.
- నీవు నా పట్లచేసిన తప్పులకు (నార్మన్ బి. విల్లీస్ ఎలాగైతే క్షమాపణ చెప్పాడో) క్షమాపణ కోరు. పరమతండ్రి కూడా క్షమిస్తాడు. లేకపోతే పరమతండ్రి ద్వారా నీకు శిక్ష తప్పదు.

సహోదర, సహోదరీల్లారా! నేడైనా మీరు గుర్తించండి. పరిశుద్ధనామం ఉచ్చరించే వాళ్ళలో ఎంత మోసం జరుగుతుందో చూడండి. నేను 30సం॥ల నుండి పత్రిక ద్వారా, సైకిల్‌పై, మోటారు సైకిల్‌పై తిరుగుతూ ఎంతో మందితో వాక్యం కోసం శత్రుత్వం తెచ్చుకొని సేవ చేస్తూవుంటే సహోదరులుగా మనతోనే వుంటూ, మనతోనే తింటూ, మనకొంపకే ఎసరు పెడుతున్న "గొఱ్ఱెచర్మం ధరించిన తోడేళ్ల" విషయంలో జాగ్రత్త వహించండి. ఈ రోజు నన్ను అల్లరి చేస్తున్న తోడేళ్లు, రేపు మిమ్మల్ని ఎల్లుండి ఇంకొకర్ని అల్లర్లు చెయ్యవా? జాగ్రత్త వహించండి.

**విజయనగరం జిల్లాలోని చిలకలపల్లిలో బాప్తీస్మములు**





# నా జనులలో దుష్టులున్నారు

సర్వశక్తుని యందు నిలిచియున్న ప్రియపాఠకులకు షలోం! న్యాయవంతుడును, సత్యస్వరూపియగు సర్వాధికారికి పక్షపాతము లేదని (రోమా 2:11) తీర్పు తీర్చునప్పుడు నిర్మలుడైయున్నాడని (కీర్తన 51:4) తెలిసియున్నది. మరియు పైన వ్రాయబడిన వాక్యభావమును మీతో పంచుకనుటకు నాకు ఆయనే సహాయము చేయుచున్నాడు. కాగా! ఆత్మీయులారా! మనలోనే, మనమధ్యనే ఉన్న ఈ దుష్టులను గూర్చి తెలుసుకొనునప్పుడు, గొఱ్ఱెపిల్ల చర్మాన్ని కప్పుకున్న తోడేళ్లను (మత్తయి 7:15) మనము దృష్టించి, జాగ్రత్తపడగలము. ఆయన మాటలను జ్ఞానుసారమైన ఆసక్తితో చదివినట్లయితే - **"నా జనులలో దుష్టులున్నారు; పక్షుల వేటకాండ్రు పొంచియుండునట్లు వారు పొంచియుందురు, వారు బోనులు పెట్టుదురు, మనుష్యులను పట్టుకొందురు."** అని సర్వశక్తుడైన యావె సెలవిచ్చియున్నాడు (యిర్మీయా 5:26)

**1) పక్షుల వేటకాండ్రు పొంచియుండునట్లు:-**

పక్షికి వేటగాడైన, వాడు పెట్టే బోనైన కనపడదు. ఒకవేళ కనిపిస్తే తప్పించుకునే అవకాశం ఉంటుంది కదా. స్వతహాగా వేటగాడు దాపున పొంచియుండి, సరైన సమయం చూసి పక్షిని పట్టుకుంటాడు. అయితే నేడు అనేకులు పక్షుల వేటకాండ్రవలె ఎన్నో ఆత్మలను పట్టుకుని బాధిస్తున్నారు. గమనించండి వీరు మెస్సీయ నియమించిన మనుష్యులను పట్టు జాలరులు కారు. సాతానుచేత నియమించిన వేటగాళ్లు. వీరి పని కూడా మనుష్యులను పట్టుకోవడమే. కొంతమంది అమాయకులు "వేటగాడు" అనగానే సాతానుగానే భావిస్తారు. కాని యావె జ్ఞానము గలవారు, ఆయన జనులలో ఉండే సాతాను అనుచరులైన వేటగాళ్లను సైతం గుర్తిస్తారు. ఈ వేటగాళ్లు మహాక్రూరులు. వారు పట్టుకున్న ఆత్మలు ఎక్కడ తప్పించుకుంటాయోనని బోనులు వంటి సంఘాలలో బంధిస్తారు. ఆపై వారు పెట్టిన ఆహారమే తప్ప స్వేచ్ఛగా ఆహారం వెదుక్కోవడం ఆ ఆత్మలకు దాదాపు అసాధ్యం. అవును! వారు తమకిష్టమైన వాక్యమనే రొట్టెను మాత్రమే వీరికి వినిపిస్తారు, తినిపిస్తారు. నెమ్మదిగా ఆ ఆహారానికి వారిని అలవాటు పడనిస్తారు. అంతేతప్ప జీవవాక్యం వీరియొద్ద దొరకనే దొరకదు. ఒకవేళ జీవవాక్యం కావాలని తపించిన స్వేచ్ఛ ఉండదు కాబట్టి వారు భుజించలేరు. బంధింపబడిన ఆత్మలను ఎవరితోను కలువనీయకుండా, వాక్య పరిశోధనపై మనసే లేకుండా తామెక్కడ నష్టపోవలసి వస్తుందోనని, భయం అనే ఆయుధంతో రెక్కలు కత్తిరించేస్తారు కూడా. ఆ భయం మనుష్యుల మీద కలుగజేస్తారు అంటే వేటగాళ్ళైన తామంటే భయపడేలా తయారుచేస్తారు తప్ప, సర్వశక్తునికి భయపడేవిధంగా కాదు. ఒకవేళ నా ప్రియ సహోదరుడా! సహోదరీ! నీవు ఎవరివైనను సరే మనుష్యులకు భయపడితే మెస్సీయ మాటగా నీతో చెప్పుచున్నాను **"మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును కూడా నరకములో నశింపజేయగలవానికి మిక్కిలి భయపడుడి."** (మత్తయి 10:28). ఏలయనగా ఆయనకు భయపడువారు ధన్యులు. వీరి విషయమై ఆయన గొప్ప కార్యములను చేయును. నీవు ఆయనకు భయపడితే సర్వశక్తుని వాక్యమే నీకు భరోసా **"వేటకాని ఉరిలోనుండి ఆయన నిన్ను విడిపించును"** (కీర్తన 91:3). నమ్ముడి. పక్షి తప్పించుకొనునట్లు నీ ప్రాణము వేటకాండ్ల ఉరి నుండి తప్పించుకుంటుంది. ఎందుకంటే వేటకాని ఉరిని ఆయన తెంపివేస్తాడు (కీర్తన 124:7). స్వేచ్ఛనే కాదు జీవవాక్యాన్ని కూడా నీకు రుచి చూపిస్తాడాయన. ఇందుకు నేనే సాక్షిని. **వారి పండ్లకు మనలను వేటగా అప్పగింపని యావె స్తుతినొందును గాక** (కీర్తన 124:6)

**2) వీరు కయీనును మించినవారు:-**

సొంత తమ్ముడినే అసూయతో హత్యచేసిన వాడిగా కయీను అపకీర్తిని మూటగట్టుకున్నాడు. ఆయన దృష్టిలో దుష్టులైన కొంతమంది కయీనుకన్నా ఘోరముగా చంపుతున్నారు. ఏలయనగా శరీరానుసారముగా మాత్రమే అతడు హేబేలునకు మరణాన్ని కలుగజేసాడు (ఆది 4:8) అయినప్పటికీ హేబేలు రక్తం నిర్దోషమైనదిగా ఎంచబడింది. రెండవ మరణాన్ని తప్పించుకోగలిగింది. అగ్నిగుండాన్ని దాటగలిగింది. మరి ఈ దుష్టులచేతిలో పడినవారు రెండవ మరణాన్ని సైతం తప్పించుకోలేరన్నది జీర్ణించుకోలేని చేదు నిజం. ఈ దుష్టులెవరో కాదు వేషధారులైన శాస్త్రులు, పరిసయ్యులే. అయితే అందరూ వేషధారులు కారు. ఎవరైతే తాము చేయలేనివి విడువలేనివి ఎదుటివారికి చేయమని, విడువమని చెప్పుదురో వారే వేషధారులు. ఇటువంటివారి చేతిలో మీరున్నట్లయితే వారు మీ ఆత్మల్ని ఘోరంగా చంపేస్తారు. మీరు వారితో కలిసి ఉంటే ఈ మరణం నుండి తప్పించుకోలేరు. దయచేసి ఇవి నా మాటలుగా భావించకండి. ఇవి స్వయంగా సర్వాధికారియైన మెస్సీయ మాటలే-

**"అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు. అతడు కలిసినప్పుడు అతడు మీకంటే రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు."** (మత్తయి 23:15)

కాబట్టి వీరి చేతిలో చిక్కిన ఆత్మలు భయంకరమైన నరకబాధను అనుభవిస్తాయి. అగ్నిగుండంలో నలుగగొట్టబడతాయి. నాకెందుకులే అని ఊరుకోక మిమ్మల్ని హెచ్చరించుటకు కారణం లేకపోలేదు. **"చావునకై పట్టబడినవారిని నీవు తప్పించుము. నాశమునందు పడుటకు జోగుచున్న వారిని నీవు రక్షింపవా? ఈ సంగతి మాకు తెలియదని నీవనుకొనిన యెడల హృదయములను శోధించువాడు నీ మాటను గ్రహించును గదా. నిన్ను కనిపెట్టువాడు దాని నెరుగును గదా. నరులకు వారి వారి పనులనుబట్టి ఆయన ప్రతీకారము చేయును కదా"** (సామెతలు 24:11,12)

ఎవరైనను ఆయన మాట ప్రకారం చేయకపోయినా, నడువకపోయినా శిక్షతప్పదు. సెలవిచ్చినది మానవుడు కాదు సర్వశక్తుడు. నేనేమి చేయగలను? చెప్పింది చేయడం తప్ప!

**3) వీరు కోరహు, దాతాను, అబీరాములను మరిపించినవారు:-**

నా ఇల్లంతటిలో నమ్మకమైనవాడు (సంఖ్యా 12:7) మరియు భూమి మీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వకుడు (సంఖ్యా 12:3) అని స్వయానా సర్వశక్తుని చేత పిలువబడిన మోషే మీదకును, ఆయన నియమించిన యాజకుడైన అహరోను మీదకును విరోధముగా లేచి తమ స్వంత ఆలోచనతో, నాయకత్వం వహించాలన్న దురాలోచనతో వారిపై తిరగబడిన దుష్టులే కోరహు, దాతాను, అబీరాము అనువారు. ఆయన నియమించిన మోషేకు సహితం తాము లోబడక తిరుగుబాటు చేసిన వీరిని భూమి నెరవిడిచి మ్రింగివేసింది. నేడు చాలా సమాజాలలో అనేక కోరహు, దాతాను, అబీరాములు లేస్తున్నారు. ఒక్కటిగా ఉన్న సంఘాన్ని ముక్కలు చేసి ఆనందిస్తున్నారు. "విభజించు-పాలించు" అన్న బ్రిటీష్ వారి సూక్తే వీరికి ఆధారం. ఇటువంటి వారికి సర్వశక్తునికి బదులు వారి కడుపే వారికి సర్వశక్తుడు. **"నాశనమే వారి అంతము, వారి కడుపే వారికి సర్వశక్తుడు. వారు తాము సిగ్గుపడవలసిన సంగతులయందు అతిశయపడుచున్నారు, భూసంబంధమైన వాటియందే మనస్సునుంచుచున్నారు"** (ఫిలిప్పీ 3:19) అని అపో॥సౌలు కూడా వీరిపై సాక్ష్యము పలికెను. ఇటువంటివారు తమ స్వంత ప్రయోజనం కోసం మాత్రమే ఆలోచిస్తారు. ఆయన చిత్తమేమిటో వీరికి అనవసరం. వీరెంత మందిలో ఉన్నప్పటికీ తాము అందరికంటె గొప్పవారమని, నాయకులమని చాటుకుంటున్నారు. ఆయనకు ఇవ్వవలసిన ఘనతను వీరే తీసేసుకుంటారు. ఆయన వీరికి పేర్లు పెట్టకపోయినా బలవంతంగా ఆయన సేవకు ఉపక్రమించిన ప్రవక్తలమని, అపోస్తులులమని చాటేసుకుంటారు. అనేకులను నమ్మించి తమ వెంట పోగేసుకుని వీరు త్రాగే నాశనపాత్రలోనిది వారికి త్రాగనిస్తారు. నాయకత్వం కావాలని కుండబద్దలుకొట్టి పాతాళం పాలైపోయిన కోరహు, దాతాను, అబీరాముల కంటే అనేకులను తమవైపు త్రిప్పుకుని, ప్రలోభపెట్టేవీరు, వారిని మించిన ఘనమైన దుష్టులు. కాదంటారా? ఆనాడు ఈ ముగ్గురిని నమ్ముకున్న 250 మంది అగ్నిపాలైపోయారు (సంఖ్యా 16:27-35) నేడు ఇంకెందరు బలైపోవడానికి సిద్ధంగా ఉన్నారో లెక్కించతరము కాదు. ఇటువంటివారితో ఉన్నందుకు అమాయకులైన జనులు కూడా అగ్నిచేత కాల్చబడినవారే (సంఖ్యా 16:21-24) అయితే వారు వీరినుండి దూరంగా జరిగి తమ ప్రాణాలు కాపాడుకున్నారు. వాక్యానికి సరితూగని బోధకులతో, నాయకులతో ఎవరున్నాగాని వారి యొద్దనుండి దూరంగా పారిపొండి. మీ శ్రేయోభిలాషిగా చేసే ఈ హెచ్చరిక మీకు ప్రయోజనం చేకూర్చాలని ప్రార్థిస్తున్నాను.

